క్లుప్తంగా

ఎలక్ట్రిక్ ట్రైసైకిల్ అందజేత



దివ్యాంగుడికి ఎలక్ట్రిక్ ట్రైసైకిల్ అందజేస్తున్న స్థానికులు

హుజూర్‌నగర్ : మఠంపల్లి మండలం చౌటపల్లికి చెందిన దివ్యాంగుడు పి.నరసింహకు రోటరీ గ్లోబల్ ఛాంపియన్స్ హైదరాబాద్ అధ్యక్షుడు బీఆర్ కర్ల, కార్యదర్శి టి.శ్రీనివాస్, చార్టర్ ప్రెసిడెంట్ కె.నరసింహ చొరవతో ఎన్ఆర్ఐ చెక్క శంకర్ ఆర్థిక సహకారంతో గురువారం హుజూర్‌నగర్‌లో రూ.26 వేల విలువ గల ఎలక్ట్రిల్ ట్రై సైకిల్‌ను స్థానికులు త్రిపురమళ్ల అంజయ్య, ఓరుగంటి నాగేశ్వరరావు, ఆకుల రాము అందజేశారు. కార్యక్రమంలో నాగేందర్, శ్రీనివాస్, అనంత రాములు, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలంతో రూ 9.78 లక్షల ఆదాయం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన 47 వాహనాలకు గురువారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఈ వాహనాలకు ప్రభుత్వం రూ.4.59 లక్షలు ధర నిర్ణయించగా ఈ వేలంలో జీఎస్టీతో కలుపుకుని రూ 9.78 లక్షలు ప్రభుత్వానికి ఆదాయం లభించినట్లు తెలిపారు. 47 వాహనాలకు వేలం నిర్వహించగా 6 వాహనాలను ఎవరూ కొనుగోలు చేయలేదని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహార కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి

మఠంపల్లి : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మండల పరిధిలోని 40 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు గురువారం పోషకాహార కిట్లను పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిక్షయ్ న్యూట్రీషన్ కిట్టుకు ఒక్కొక్కటి రూ.800 ఉంటుందని, దాతలు సహకరిస్తే వారికి నిక్షయ్‌మిత్ర ప్రశంసాపత్రం అందజేస్తామని తెలిపారు. హెచ్ఈఓ ప్రభాకర్, సూపర్‌వైజర్ రవికుమార్, ఎల్‌టీ రమేష్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, ఫార్మాసిస్టు మామిడి లక్ష్మణ్, ఏఎస్ఎం సక్కుబాయి, ఆశా వలంటీర్లు అరుణ, ఝాన్సీ, కోటేశ్వరి, జ్యోతి పాల్గొన్నారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ అశోక్‌రెడ్డి, తదితరులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమం కొనసాగుతోంది. గురువారం 3వ వార్డులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. తడి, పొడి చెత్త వేరు చేయూ విధానంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనుల పరిశీలన

మోతె : మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను గురువారం మండల ప్రత్యేకాధికారి సీతారాం నాయక్ పరిశీలించారు. ఇంటి నిర్మాణ పనులను వారం రోజుల్లో పూర్తి చేయించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆంజనేయులు ఉన్నారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



బొడ్రాయికి పూజలు చేస్తున్న నాయకులు, గిరిజనులు

మఠంపల్లి : మండలంలోని మామిడిచెట్టుతండాలో గురువారం బొడ్రాయి 7వ వార్షికోత్సవాన్ని గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు బోనాలు నైవేద్యంగా సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్ అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఏపీఏసీఎస్ మండల వైస్ చైర్మన్ బానోతు బాబునాయక్, మాజీ జెడ్పీటీసీ బానోతు జగన్‌నాయక్, డీసీసీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు దారావత్ నవీన్‌నాయక్, మాజీ సర్పంచ్ గోవింద్‌నాయక్, కోటానాయక్, లక్ష్మానాయక్, శౌరీనాయక్, సైదా, గణేష్, శ్రీను, శంకర్, దూద్యానాయక్, కోకానాయక్, సూర్జానాయక్, నాగా, రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు



మునగాల : విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న ప్రిన్సిపాల్ సైదయ్య గౌడ్

కోదాడ : ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులతో పాటు అర్హతలున్న ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లోనే చదివించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు కోరారు. పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా గురువారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. తదనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పట్టణంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్, ఎంపీడీఓ రామచందర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ కోరారు. గురువారం మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రియదర్శిని, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల కార్యదర్శి వేపూరి సుధీర్, ఉపాధ్యాయులు శోభన్‌బాబు, మీరాజుద్దీన్, డాక్టర్.కత్తి వెంకటేశ్వర్లు, శ్రీదేవి, అహల్యదేవి, వేపూరి పర్వతాలు, వీఎల్ఎన్.చారి, వెంకటేశ్వర్లు, వీరబాబు, పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో పునఃప్రారంభం

మునగాల : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల గురువారం పండుగ వాతావరణంలో పునఃప్రారంభమైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫాం అందజేశారు. పాఠశాల ఏఏపీసీ చైర్మన్ జిల్లా శిరీష, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

గరిడేపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



కోదాడ : విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు



గరిడేపల్లి : విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్న అధికారులు

అందుతుందని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల ప్రత్యేక అధికారి శ్యాంప్రసాద్, ఎంపీడీఓ సరోజ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి చత్రునాయక్, ఏపీఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సైదానాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

హుజూర్‌నగర్ : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంఈఓ సైదానాయక్ అన్నారు. గురువారం పట్టణంలో పాఠశాలల పునఃప్రారంభంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమాలలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

అనంతగిరి : మండలంలోని గోండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు గురువారం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలు, యునిఫాం అందజేసినట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, హెచ్ఎంలు తలసాని శేఖర్, లక్ష్మీనర్సయ్య, వెంకటయ్య, సుజాత, సలీమా, పురుషోత్తం, రంగారావు, భావసింగ్, పల్లా శ్రీనివాస్, ఏడుకొండలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : కరక్కాయలగూడెంలో విద్యార్థులకు అడ్మిషన్ ఇస్తున్న హెచ్ఎం

పాఠ్య పుస్తకాలు పంపిణీ

చిలుకూరు : మండల వ్యాప్తంగా అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు గురువారం పునః ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు మొదటి రోజునే పాఠ్య పుస్తకాలు అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు విద్యార్థులు తక్కువ సంఖ్యలో హాజరయ్యారు.

విద్యార్థులకు అడ్మిషన్లు..

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ హెచ్ఎం బొల్లం వెంకటేశ్వర్లు కోరారు. గురువారం మండలంలోని కరక్కాయలగూడెంలో ప్రభుత్వ పాఠశాలను అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ పద్మతో కలిసి పునఃప్రారంభించారు. అనంతరం నూతన విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చారు. పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు రామకృష్ణ, నాగమోహన్, నరేష్, శ్రీనివాస్, మైసయ్య, వీరస్వామి, వీరయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ సైదానాయక్



నడిగూడెంలో బడిబాటలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, ఉపాధ్యాయులు, తదితరులు



చిలుకూరు : జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

ఉత్తమ పాఠశాలగా చిలుకూరు జెడ్పీహెచ్ఎస్



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న పదవ తరగతి టాపర్ కీర్తి

చిలుకూరు : చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైంది. బుధవారం సూర్యాపేటలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. అదేవిధంగా పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన కీర్తికి కలెక్టర్, డీఈవో అశోక్‌లు ప్రశంసాపత్రం అందజేసి అభినందించనట్లు ఆయన తెలిపారు.

ఉపాధ్యాయుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

నడిగూడెం : ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం రావాలంటే సర్కారు బడుల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు వారి పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిచ్చిపాల రామకృష్ణ కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజు రోజుకు ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో గంటెపంగు బుచ్చయ్య, ఆనంద్, వీరబాబు యాదవ్, పందిటి నవీన్ కుమార్, అవినాష్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో నాణ్యత పాటించాలి

గరిడేపల్లి : ఉపాధి హామీ పనుల్లో నాణ్యత పాటించాలని మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్‌ప్రసాద్, ఎంపీడీవో సరోజ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల నాణ్యతపై టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఏపీఓ సురేష్ పనుల నాణ్యతపై పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎంపీఓ మహ్మద్ ఇబ్రహీం, ఏపీఓ సురేష్, ఈసీ సుజాత, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ మేట్లు పాల్గొన్నారు.

సాయిమందిరంలో అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్ప దేవాలయం ఆవరణలో గల శ్రీషిర్డీసాయి మందిరంలో గురువారం మండల కేంద్రానికి చెందిన చింతల పుల్లయ్య అల్లుడు తిరుపతి వెంకటేశ్వరరావు – లక్ష్మి తిరుపతమ్మ కుమారుడు చతుర్వేది పుట్టినరోజును పురస్కరించుకొని భక్తులకు అన్నదానం చేసినట్లు సాయిమందిరం నిర్వాహకుడు దేవినేని రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో దాతలు, భక్తులు పాల్గొన్నారు.

కళాకారుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తా

హుజూర్‌నగర్‌రూరల్ : తెలంగాణ జానపద కళాకారుల సమస్యలను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్ దేశ్‌పాండే హామీ ఇచ్చారు. గురువారం హుజూర్‌నగరమండల పరిధిలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో నిర్వహించిన తెలంగాణ జానపద కళాకారుల ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాస్థాయి సమావేశంలో అయన మాట్లాడారు. అనంతరం పేద, వృద్ధ కళాకారులకు మంజూరైన పింఛన్ ఆర్డర్ కాపీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఓరుగంటి కొమరయ్య, యరగాని రామస్వామిగౌడ్, దొంతగాని సత్యనారాయణ, సీతరాంరెడ్డి, జగన్నాథరెడ్డి, చెలీనమ్మ, గురవయ్య, వెంకటేశ్వర్లు, గోపాలం, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్ దేశ్‌పాండే

వేపలసింగారంలో క్షయ నిర్ధారణ వైద్య శిబిరం

హుజూర్‌నగర్‌రూరల్ : క్షయ నిర్ధారణ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ కోరారు. గురువారం మండలంలోని వేపలసింగారంలో క్షయ నిర్ధారణ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రెండు వారాలకు మించి దగ్గు, రాత్రివేళలో జ్వరం, బరువు తగ్గడం, కల్లెలో రక్తపు జీరలు కనిపిస్తే క్షయ వ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే రోగికి మందులు ఉచితంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నూర్జహాన్, సూపర్‌వైజర్ పద్మ, హెచ్ఏలు ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, ఎల్‌టీ రమేష్, స్వరూప, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్

ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు నిర్మించాలి

మునగాల : వచ్చే నెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని, ఇందుకోసం గ్రామగ్రామాన జెండా దిమ్మెలు నిర్మించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు, మండల ఇన్‌చార్జ్ వడ్డేపల్లి కోటేష్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని హరిజన కాలనీలో సమితి మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల శాఖల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, లంజేపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు, నాయకులు లంజేపల్లి వెంకయ్య, లంజేపల్లి సత్యం, ఇటికాల వెంకన్న, వెంకట్రాములు, పిచ్చయ్య, లాజర్, తిరపయ్య, రఘునాథం, మాదిగ పెద్దలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోటేష్

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

నడిగూడెం : మండలంలోని చెన్నకేశ్వాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాలడుగు శివరామ వరప్రసాద్ (58) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. గతంలో ఆయన ఎంపీటీసీ సభ్యుడిగా, నీటి సంఘం చైర్మన్‌గా, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పని చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుర్లున్నారు. ఆయన అకాల మృతితో గ్రామం శోకసముద్రంలో మునిగింది. ఆయన మృతదేహానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ, మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బండారు వీరబాబులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాగితరామచంద్రాపురం సహకార సంఘం చైర్మన్ గోసుల రాజేష్, నడిగూడెం సహకార సంఘం మాజీ చైర్మన్ దేవబత్తిని సురేష్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం మల్లేష్, దేవబత్తిని రమేష్ ప్రసాద్, పల్లా యుగేందర్‌రెడ్డి, వేపూరి సుధీర్, తదితరులు ఉన్నారు.



శివరామ వరప్రసాద్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలి

● ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య



న్యాయవాదుల సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య

హుజూర్‌నగర్ : పట్టణంలోని న్యాయస్థానాల ప్రాంగణంలో ఈనెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు న్యాయవాదులు కృషి చేయాలని ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య అన్నారు. గురువారం స్థానిక కోర్టు ప్రాంగణంలో ఆమె న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించాలన్నారు. లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని న్యాయస్థానాల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకునే విధంగా కక్షిదారులను న్యాయవాదులు, పోలీసులు చైతన్య పరచాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, జె.సంధ్య, లతీఫ్, జి.ప్రశాంత్, నాగేందర్, ఎం.నరసింహారావు, కె.సురేష్, పి.సాయిరాం, పి.శ్రీనివాసరావు, వెంకటేష్, కె.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే బస్సులు సీజ్

కోదాడరూరల్ : ప్రైవేట్ పాఠశాలల బస్సులు నడిపే డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని ఎంవీఐ ఎస్‌కె.జిలానీ సూచించారు. గురువారం కోదాడ పట్టణంలోని ఎంవీఐ కార్యాలయం వద్ద బస్సులను తనిఖీ చేశారు. డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు బస్సులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులు ఆపాలన్నారు. బస్సుల్లో డ్రైవర్‌తో పాటు సహాయకులు, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఫైర్ సిలిండర్లు ఉంచాలన్నారు. పట్టణంలో 220 ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు ఉన్నాయని, వాటిలో 95 శాతం ఫిట్‌నెస్ పరీక్షలు చేయించారని మిగిలిన వారు కూడా చేయించుకోవాలని తెలిపారు. విద్యాసంస్థల వాహనాలు ఫిట్‌నెస్‌తో పాటు సంబంధిత అన్ని ధ్రువపత్రాలను తనిఖీ చేయించుకొని రవాణాశాఖ అనుమతి పొందాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా నడిపితే బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌టీఓ సిబ్బంది, డ్రైవర్లు ఉన్నారు.



బస్సులను తనిఖీ చేస్తున్న ఎంవీఐ జిలానీ

కొనసాగుతున్న అమ్మమాట, అంగన్‌వాడీ బడిబాట

మునగాల : మండల వ్యాప్తంగా గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్మమాట– అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం కొనసాగింది. పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా నారాయణగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు చదువు చెప్పడంతో పాటు పౌష్టికాహారం అందించారు. బరాఖత్‌గూడెంలో సిబ్బంది మొక్క నాటారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి గేటు బహూకరించిన గడ్డం చంద్రారెడ్డిని సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బెజవాడ సరిత, పంచాయతీ కార్యదర్శి రజిత, అంగన్‌వాడీ టీచర్లు కాలె సునీత, షేక్ షబాన, గ్యార సుధారాణి, షేక్ హామీదాబేగం, వీఏఓ మాదాసు భాగ్యమ్మ, మహిళా పొదుపు సంఘం జిల్లా అధ్యక్షురాలు పల్లేటి సరస్వతి, ఏఎల్ఎంసీ కమిటీ సభ్యులు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మునగాల : నారాయణగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో పాల్గొన్న సిబ్బంది, తదితరులు

ఊర చెరువును కాపాడాలని వినతి

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్నలో గల ఊర చెరువును ఆక్రమణదారుల నుంచి కాపాడాలంటూ గురువారం నేరేడుచర్ల తహసీల్దార్ సురిగి సైదులుకు ఆ చెరువు సొసైటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెరువు ఆక్రమణతో నీటి విస్తీర్ణం తగ్గిందని తెలిపారు. దీంతో చేపల పెంపకం తగ్గి మత్స్యకారులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పశువులకు తాగునీరు అందడం లేదని, చెరువు పరిసరాల్లో భూగర్భజలాలు అడుగంటే ప్రమాదం ఉందన్నారు. కావున చెరువును పూర్తిస్థాయిలో సర్వే చేయించి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం సభ్యులు ఇంజమూరి వెంకటయ్య, సిరికొండ నాగయ్య, యమగాని లచ్చయ్య, వెంకటకృష్ణ, రాంబాబు, సోమ్మ, సత్యం, సురేష్, రవి, వేణు, చంద్రయ్య తదితరులు ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మత్స్య సొసైటీ సభ్యులు

భూసమస్యల పరిష్కారానికే సదస్సులు

● ఆర్డీఓ సూర్యనారాయణ

నడిగూడెం : భూసమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు. గురువారం మండల పరిధిలోని బృందావనపురంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కాగా, గ్రామంలో 74 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.సరిత, ఎంపీడీఓ హరిసింగ్, ఆర్ఐ రాంబాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

అనంతగిరి : భూభారతి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఖానాపురంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.హిమబిందు, ఆర్ఐ వెంకటనగేష్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ మాధవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భూసమస్యలపై దరఖాస్తు చేసుకోవాలి

మునగాల : రైతులు భూసమస్యపై దరఖాస్తు చేసుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు. గురువారం మండలంలోని ఎస్ఎంపేట రెవెన్యూ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ బి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎస్ఎంపేటలో సదస్సులో 111 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో మండల ఆర్ఐ ఎస్.రామారావు, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గట్టు ఉపేందర్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కోల ఉపేందర్, రాజకీయ పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

మోతె : భూసమస్యలు పరిష్కారానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని మోతె తహశీల్దార్ ఎం.వెంకన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని రావిపహడ్, సింగరేణిపల్లె గ్రామాల్లో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రావిపహాడ్‌లో 157, సింగరేణిపల్లెలో 18 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



మునగాల : ఎస్ఎంపేటలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ



మఠంపల్లి : పెదవీడులో రైతుల సమస్యలు తెలుసుకుంటున్న తహసీల్దార్ మంగారాథోడ్

భూభారతిలో సమస్యలు పరిష్కారం

మఠంపల్లి : భూభారతి చట్టంతో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ మంగా రాథోడ్ అన్నారు. గురువారం మండలంలోని పెదవీడులో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. పెదవీడు, దొనబండతండా, లాలితండా, అవిరేణికుంటతండా, చింతలమ్మగూడెం తదితర గ్రామాల రైతులు పాల్గొని దరఖాస్తులు సమర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి : గ్రామాలో నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.హిమబిందు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. అనంతగిరి, అమీనాబాద్, కిష్టాపురం, కొత్తగోల్‌తండా, పాతగోల్‌తండా, ఖానాపురం, మొగలాయికోట, శాంతినగర్, బొజ్జగూడెం తండా, వెంకట్రాంపురం గ్రామాల ప్రజలు ఈ సదస్సులో పాల్గొని భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బావపై బావమరిది దాడి

హుజూర్‌నగర్‌రూరల్: బావపై బావమరిది దాడి చేసి గాయపర్చిన ఘటన హుజూర్‌నగర్ మండలం వేపలసింగారంలో గ్రామంలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేపలసింగారం పశువుల ఆస్పత్రిలో వెటర్నరీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సయ్యద్ ఖాజామియా డ్యూటీలో ఉండగా.. చిలుకూరు మండల కేంద్రానికి చెందిన అతడి సొంత బావమరిది సయ్యద్ నజీర్ గుర్తుతెలియని వ్యక్తులతో కలిసి ఆటోలో వచ్చి ఖాజామియాపై దాడి చేసి గాయపర్చాడు. అయితే ఖాజామియా తన భార్యాపిల్లలను సరిగ్గా చూసుకోకపోవడంతోనే అతడిపై బావమరిది దాడి చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై పోలీసులను సంప్రదించగా.. ఖాజామియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.